ఖాళీ స్థలం కనిపిస్తే..హాంఫట్

మాయమవుతున్న 'కొత్త చెరువు'

రెచ్చిపోతున్న భూకబ్జా రాయుళ్లు

పట్టించుకోని సంబంధిత అధికారులు

హైడ్రాకు ఫిర్యాదు చేసినా శూన్యం

బండ్లగూడ,జూన్ 20: నగర శివారు ప్రాంతాల్లో భూ కబ్జా రాయులు రెచ్చిపోతున్నారు.ప్రభుత్వ భూములు,చెరువులు,కుంటలు కనిపిస్తే చాలు వాటిని కబ్జా చేసేందుకు కబ్జాదారులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవరిస్తుండడంతోనే కబ్జారాయులు కబ్జాలకు యత్నిస్తున్నారని స్థానిక ప్రజల ఆరోపనలు వెల్లువెత్తుతున్నాయి.గండిపేట మండలం పరిధిలోని గంధంగూడ సర్వేనేంబర్ 66లో ఉన్న కొత్త చెరువు 4 ఎకరాల 13 గుంటలు ఉంది. ఇదివరకే ఈ చెరువు కొంత మేర ఆక్రమణలకు గురి కాగా, ప్రస్తుతం ఉన్న చెరువులో కబ్జాకోరులు రెచ్చి పోయి పట్ట పగలే మట్టి కుప్పలతో చెరువును మూసి వేస్తున్నారు.స్థానికులు రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.చెరువులు, కుంటల రక్షణకు అనేక చర్యలు తీసుకుంటున్నామని ఓ పక్క ప్రజా ప్రభుత్వం గొప్పలు చెబు తున్నది.కాని క్షేత్రస్థాయిలో వాటి పరిరక్షణకు ఎలాంటి చర్యలు కనిపిస్తలేవని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

కొత్త చెరువులో మట్టి పోసి కబ్జా చేస్తున్న దృశ్యం

హైడ్రాకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం...

గంధంగూడలోని కొత్త చెరువులో కబ్జారాయులు ఆక్రమణలకు పాల్పడుతున్నారని స్థానిక ప్రజలు ఇదివరకే పలు మార్లు హైడ్రాకు ఫిర్యాదులు చేసినా అధికారులు మాత్రం వస్తున్నారు..పోతున్నారు తప్పా సమస్యకు మాత్రం పరిష్కారం చూపడం లేదన్నారు. అంతేకాకుండా హైడ్రాకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం.ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని కొత్త చెరువును కాపాడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కోట్ల రూపాయలు విలువ చేసే భూములు...

నగర శివారు ప్రాంతమైన గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేన్ పరిధిలోని గంధంగూడలో గజం ధర సుమారుగా రూ. 70 నుంచి 80వేల వరకు పలుకుతుంది.కోట్లు విలువ చేసే భూములను కబ్జారాయులు దర్జాగా కబ్జాలకు పాల్పడుతున్నా.. అధికారులు మాత్రం తమకేమి పట్టనట్టుగా వ్యవరిస్తుండటం గమనార్హం.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

శంషాబాద్ రూరల్, జూన్ 20 : నేడు శంషాబాద్ మున్సిపాలిటీలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్‌శాఖ ఏఈ షేక్‌బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని తహసీల్దార్ కార్యాలయం, మహావీర్ బిల్డర్స్,కూరగాయల మార్కెట్‌తో పాటు మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు శంషాబాద్ పట్టణంలోని ఆర్మీనగర్, ఔటర్‌సర్వీస్ రోడ్డు, ఆర్‌కే గార్డెన్, సంపత్‌నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వివరించారు. ఆయా ఏరియా ప్రజలు విద్యుత్‌శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. దీంతో పాటు మండలంలోని పెద్దషాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పాలమాకుల ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పాలమాకుల,మదన్‌పల్లి పాతతండా, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పాలమాకుల గ్రామంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేస్తామని ఏఈ సురేష్‌రెడ్డి తెలిపారు.

గగన్‌పహాడ్ సబ్‌స్టేషన్ పరిధిలో..

మైలార్‌దేవ్‌పల్లి: గగన్‌పహాడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. గోల్డ్ డ్రాప్, పద్మశాలిపురం, ఆర్‌ఈసీ ఫీడర్ల పరిధిలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు సీటా డెల్, దివ్యశక్తి, పద్మశాలిపురం, ఆప్కో కాలనీ, మధుబన్‌కాలనీ, టీఎన్‌జీవోస్ కాలనీ, ఆరాంఘర్, పరివార్ , తమిళనాడు హోటల్, పిలోనీ రబ్బర్, మెట్రో మాల్ ఫీడర్‌లో మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 వరకు గగన్‌పహాడ్ గ్రామం, మెట్రో మాల్ ఏరియా తదితర ప్రాంతాల్లో కోత ఉంటుందన్నారు.

బీసీ గురుకులాల్లో డిగ్రీ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

శంషాబాద్ రూరల్, జూన్ 20 : శంషాబాద్ మున్సిపాలిటీలోని శాతంరాయి ప్రాంతంలో ఉన్న బీసీ గురుకుల(పురుషుల) డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు చేసుకునేందుకు ఈ నెల 25 వరకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ జే విరూపాక్షప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలల్లో మొదటి సంవత్సరం ప్రవేశాలకు బీఎస్సీ(ఎంఎస్ ఏఐ, ఎంఎల్), బీఎస్సీ (బీజెడ్‌సీ), బీకాం(కంప్యూటర్ అప్లికేషన్స్)బీబీఏ, బీఏ(ఐఆర్‌ఆపీ),బీబీఏ ఎల్‌ఎల్‌బీ కోర్సుల్లో చేరడానికి అవకాశం ఉందని వివరించారు. ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు సంబంధించిన ధృవపత్రాలతో కళాశాలకు రావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7075933281 సంప్రదించాలన్నారు.

చేనేత కళాకారులకు ఉపాధి కల్పించాలి

–హీరోయిన్ హిమవర్మ

బంజారాహిల్స్‌లోని కళింగ భవన్‌లో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శనలో హీరోయిన్ హిమవర్మ సందడి

బంజారాహిల్స్,జూన్ 20: చేనేత వస్త్రాలపై ఆసక్తి చూపించడం ద్వారా కళాకారులకు ఉపాధితో పాటు సంస్కృతిని కాపాడుకోవచ్చని టాలీవుడ్ వర్ధమాన హీరోయిన్ హిమ వర్మ అన్నారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని కళింగ కల్చరల్ సెంటర్‌లో శుక్రవారం జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శనను హీరోయిన్ హిమ వర్మ ప్రారంభించి సందడి చేశారు. తరాలు మారినా చేనేత వస్త్రాలకు ఆదరణ తగ్గలేదని,మారిన అభిరుచులకు అనుగుణంగా ఆకట్టుకునే డిజైన్లలో రూపొందించే ఉత్పత్తులకు డిమాండ్ ఉంటుందని హిమవర్మ పేర్కొన్నారు. దేశంలోని 14రాష్ట్రాలనుంచి చేనేత కళాకారులు రూపొందించిన హ్యాండ్‌లూమ్, సిల్క్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్‌ను ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచామని నిర్వాహకులు జయేష్ గుప్తా తెలిపారు. ఈ ప్రదర్శన ఈ నెల 24 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

హిమాయత్‌నగర్,జూన్ 20: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దని నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్(హెచ్‌న్యూ) డీసీపీ వై.వి.ఎస్.సుధీంద్ర సూచించారు. మాదక ద్రవ్య పదార్థాల కలిగే నష్టాలపై శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని అవినాష్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యం తదితర మత్తు పదార్థాకు దూరంగా ఉన్నప్పుడే ఉన్నతస్థాయికి చేరుకుంటారని తెలిపారు. మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలపై విద్యా సంస్థల్లో విద్యార్థులకు అవగాహన అవసరమన్నారు. హైదరాబాద్‌ను మాదకద్రవ్య రహిత నగరంగా మార్చడానికి, యువతను మాదకద్రవ్యాల ముప్పు నుంచి రక్షించడానికి, విద్యా సంస్థలలో క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు డీ.సావిత్రి దేవి, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

బండ్లగూడ, జూన్ 20: దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రైడే డ్రై డే కార్యక్రమం లో భాగంగా రాజేంద్రనగర్ జీహెచ్ఎంసి ఉప కమిషనర్ రవికుమార్, ఎంటమాలజీస్టు విభాగం అధికారి నామాల శ్రీనివాస్ తదితరులు బన్సీలాల్‌నగర్‌లో ఇంటింటికెళ్లి దోమలు వృద్ధి చేయకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పరిశుభ్రతను పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉండవచ్చని వారు తెలిపారు.

బన్సీలాల్‌నగర్‌లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు

రైతు భరోసా విడుదల చేయాలి

శంషాబాద్ రూరల్, జూన్ 20 : శంషాబాద్ మండల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసా విడుదల చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీడీ డైరక్టర్ బుర్కుంట సతీష్, సీనియర్ నాయకుడు దిద్యాల శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం శంషాబాద్ పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని కొన్ని మండలాల రైతుల పట్ల అవలంభిస్తున్న మొండి వైఖరిని వీడి రైతులకు రైతు భరోసా నిధులు వెంటనే జమచేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రుణమాపీని రద్దు చేయాలన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి గౌస్‌పాషా,సర్కూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రజాధనం దుర్వినియోగం

మాజీ సర్పంచ్ అరెస్టు

పెద్ద మొత్తంలో నిధులు మళ్లింపు

మణికొండ, జూన్ 20: గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం కేసులో మాజీ సర్పంచ్‌ను నార్సింగి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి మున్సిపాలిటీ పుప్పాలగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మహేశ్వరం సునీత తన పదవీ కాలంలో పంచాయతీ నిధులుగా ఉన్న రూ. 2,02,30,885 లను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. రాజేంద్రనగర్ డివిజన్‌కు చెందిన డివిజనల్ పంచాయతీ అధికారి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టామన్నారు. పంచాయతీ నిధులు పెద్ద మొత్తంలో వేరే దారులకు మళ్లించినట్లు తేలిందన్నారు.

హైదరాబాద్ గ్రామ పంచాయతీ ట్రిబ్యూనల్ ఆదేశాల మేరకు రూ. 23,68,618లను తిరిగి చెల్లించినా ఈ చర్య పబ్లిక్ సర్వెంట్‌గా నమ్మకద్రోహం, మోసం చేసినట్లుగా గుర్తించి తెలంగాణ లోకాయుక్త ఆదేశాల మేరకు క్రిమినల్ కేసు నమోదు చేశామన్నారు. విచారణలో ట్రిబ్యూనల్ ఉత్తర్వులు, విచారణ నివేదికలు, చలాన్లు, బాధితురాలి లిఖిత పత్రాలు వంటి పలు ఆధారాలను సేకరించామన్నారు. దీంతో పోలీసులు తీర్పుకను గుణంగా ఆమెను అరెస్టు చేసి న్యాయస్థానానికి హాజరు పరించినట్లు తెలిపారు. అంతేకాకుండా సంబంధిత వ్యక్తులపై కూడా విచారణ కొనసాగుతుందన్నారు.

అక్రమ నీటి వ్యాపారం చేస్తే .. వాల్టా కేసులు

అక్రమ నీటి వ్యాపారం చేస్తున్న ట్యాంకర్లను సీజ్ చేసిన శంకర్‌పల్లి రెవెన్యూ అధికారులు

మేకన్ గడ్డలో అడుగంటిన జలాశయాలు

స్థానికుల ఫిర్యాదుతో తనిఖీలు

పలు వాటర్ ట్యాంకర్ల సీజ్, విద్యుత్ కనెక్షన్లను తొలగించిన అధికారులు

మణికొండ, జూన్ 20 : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మేకనుగడ్డలో కొన్నాళ్లుగా అక్రమ నీటి వ్యాపారం విచ్చలవిడిగా కొనసాగుతుంది. ఫలితంగా స్థానికులు నీటి కష్టాలను ఎదురుకోవడమే కాకుండా భూగర్భ జలాల్లో నీరు పూర్తి అడుగంటి పోవడంతో నీటిని కొనుగోలు చేసే దుస్థితి ఏర్పడింది. ఆకుపచ్చని వ్యవసాయ పంట పొలాలు ఇటీవల స్థానికులు చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రకళను కలిసి తమ గోడును తెలుపుతూ ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆమె తక్షణమే విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ నీటి వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని శంకర్పల్లి రెవెన్యూ అధికారులను ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం శంకరపల్లి మండల రెవెన్యూ అధికారులు స్థానిక విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా మేకన్ గడ్డలో పర్యటించి అక్రమ నీటి వ్యాపారం చేస్తున్న పలు బోర్లను సీజు చేసి, వాటర్ ట్యాంకర్లను, నీటి వ్యాపారస్తులను అదుపులోకి తీసుకొని మోకిలా పోలీస్ స్టేషన్లో అప్పగించారు. అక్రమనీటి వ్యాపారులకు కొమ్ముకాస్తున్న భూ యజమానులపై త్వరలోనే విచారణ చేపట్టి కేసులు నమోదు చేస్తామని అని తెలిపారు. ఈ విషయంలో కొంతమంది రాజకీయ నాయకులు తెర వెనుక కుట్రలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయని ఎవరిని ఉపేక్షించే ప్రసక్తి లేదని ఆమె హెచ్చరించారు. సీజ్ చేసిన బోరుబావులను తిరిగి ఎవర్నైనా నీటి వ్యాపారం చేసినట్లు తమ దృష్టికి వస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఆర్డీవో హెచ్చరించారు.

రాజ్యాధికారం కోసం సమాయత్తం కావాలి

హిమాయత్ నగర్ ,జూన్ 20: దేశంలోని దళితులు రాజ్యాధికార సాధన కోసం సమాయత్తం కావాలని దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపు నిచ్చారు. శుక్రవారం హిమాయత్ నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాసేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు.ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను దారి మళ్లించి దళితుల ఆర్థిక, జీవన అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం కేసుల్లో బాధితులకు సరైన న్యాయం జరగటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దళితుల పట్ల వివక్ష చూపడంతో పాటు ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తుందన్నారు.దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



పోచమ్మ దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా..

రాజేంద్రనగర్‌లోని పోచమ్మ ఆలయం 18వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచి అభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వై శ్రీధర్, ఏం.రాంబాబు,డి.యాదగిరి, జి బాబూరావు, ఇ. వేణుగోపాల్, ఉమ్మారెడ్డి,నవీన్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు. – బండ్లగూడ

ఎన్‌బీటీనగర్‌లో నేడు స్కూల్ భవనం ప్రారంభం

హాజరుకానున్న నగర మేయర్

బంజారాహిల్స్,జూన్ 20: బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఎన్‌బీటీనగర్ ప్రభుత్వ పాఠశాలలో రూ.1.16కోట్ల వ్యయంతో నిర్మించిన అదనపు గదులు ప్రారంభానికి సిద్ధమయ్యాయి. రెండేళ్ల క్రితం 'మన ఊరు –మన బడి' పథకం కింద ప్రారంభించిన ఈ భవన నిర్మాణానికి జీహెచ్ఎంసీ మేయర్ చొరవతో అప్పటి రాజ్యసభ ఎంపీ కే.కేశవరావు రూ ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ. .20 లక్షల నిధులు కేటాయించారు. కాగా మన ఊరు మనబడి పథకం కింద రూ.48.45లక్షలు, సర్వశిక్షా అభియాన్ కింద రూ.26లక్షలు, అమ్మ ఆదర్శ పాఠశాల స్కీమ్ కింద రూ.22.40లక్షలు మంజూరు కాగా ఈ మొత్తం నిధులతో స్కూల్ భవనాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం ఉన్న తరగతులకు అదనంగా 2 గదులతో పాటు విద్యార్థుల కోసం డైనింగ్ హాల్ తదితర వసతులను కొత్త భవనంలో కల్పించామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. శనివారం పాఠశాల భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి ప్రారంభించనున్నామని మేయర్ పేర్కొన్నారు.

ఎంటమాలజీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

బంజారాహిల్స్,జూన్ 20: వర్షాకాలంలో డెంగీతో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో జీహెచ్ ఎంసీ ఎంటమాలజీ విభాగం సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సర్కిల్–19 డీఎంసీ సమ్మయ్య ఆదేశించారు. వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని దూద్‌ఖాన్ బస్తీలో ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన యాంటీ లార్వా ఆపరేషన్ పనులను డీఎంసీ శుక్రవారం పరిశీలించారు. ఇండ్లలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని, పాడైపోయిన టైర్లను ఇండ్లపై పెట్టడం, ఇంటి ముందు పూలకుండీల్లో నీళ్లు నిల్వ ఉంచుకోవడంతో డెంగీ కారకమైన దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని సూచించారు.అనంతరం బంజారాహిల్స్ రోడ్ నెం 7లోని ప్రభుత్వ పాఠశాలలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించే కార్యక్రమంలో డీఎంసీ పాల్గొన్నారు.

రేవంత్ పాలనలో ప్రజలు అసహనం

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 20: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించినందుకు ప్రజలు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రగల్భాలు పలికి ఇచ్చిన ఏ ఒక్క హామీని సరిగ్గా నెరవేర్చకపోవడంతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎంతో సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. రైతు బంధు, రైతు బీమా, నిరంతర విద్యుత్ సరఫరా, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఫించన్లు, కేసీఆర్ కిట్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కోట్ల రూపాయలతో కాళేశ్వరం వంటి గొప్ప ప్రాజెక్టును నిర్మించిన ఘనుడు కేసీఆర్ అని ఆయన అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పాలన కొనసాగించే అవగాహన లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. పాలన తిరిగి రావాలంటే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే అది సాధ్యమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనతో పరిపాలన చేతకాదని ఇప్పటికే చేతులెత్తేశారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాముయాదవ్, రాఘవేందర్‌యాదవ్, సోమ శ్రీనివాస్‌గుప్తా, రాజేష్‌యాదవ్, ఎడ్లకాడి సూర్యం, భూదేవి, అరుణ రెడ్డి, మైసిరెడ్డి, భగవాన్‌దాస్, భాస్కర్, చిరంజీవి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మెలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ

మాకు స్థలం చూపిస్తేనే బస్తీ ఖాళీ చేస్తాం

బంజారాహిల్స్,జూన్ 20: జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని గురుబ్రహ్మనగర్ బస్తీలోని గుడెసెల స్థానంలో ఇందిరమ్మ మోడల్ కాలనీ నిర్మించాలన్న ప్రతిపాదనలో భాగంగా శుక్రవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి, జీహెచ్ ఎంసీ హౌసింగ్ విభాగం అధికారులతో కలిసి బస్తీలో పర్యటించారు. వారంరోజులుగా బస్తీలో సర్వే నిర్వహించి ఎంతమంది గుడిసెల్లో ఉంటున్నారో తేల్చామని, సుమారు 250మంది దాకా లబ్ధిదారులుగా తేలారని షేక్‌పేట తహసీల్దార్ తెలిపారు. కాగా వారందరికీ జీ ప్లస్ 3 పద్ధతిలో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. బస్తీలోని వారంతా ఖాళీ చేస్తే పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తామని తహసీల్దార్ తెలిపారు. దీంతో బస్తీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. తాము 40 ఏళ్లనుంచి ఇక్కడే ఉంటూ ప్రభుత్వం తమకు ఇండ్లు కట్టిస్తుందని ఆశలు పెట్టుకున్నామని, ఇప్పుడు వేరేచోటకు వెళ్లి కిరాయిలు కట్టుకునే పరిస్థితి లేదని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ..బస్తీలోని వారు గుడిసెలు ఖాళీ చేస్తే ఇండ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని, శంకుస్థాపన రోజునే ఖాళీ చేయాలని, అంతకంటే ముందు ఖాళీ చేయాల్సిన అసవరం లేదన్నారు. జీహెచ్ఎంసీ స్థలంలో తాత్కాలికంగా షెడ్లు వేసి ఇండ్ల నిర్మాణం పూర్తిచేసేలా తాము ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు మామిడి నర్సింగరావు, గురుబ్రహ్మనగర్ బస్తీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, రాంచందర్,ఈశ్వరయ్య, రవి, మాణిక్యం, అంజి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



బస్తీ వాసులతో మాట్లాతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

వ్యవసాయం లో భారత్ ముందడుగు

– డాక్టర్ ఆర్సీ అగర్వాల్

వ్యవసాయ యూనివర్సిటీ (హైదరాబాద్) జూన్ 20 : భారతీయ వ్యవసాయ విద్యా ప్రమాణాలు ప్రపంచంతో పోటీపడేలా ఉన్నాయని, భారత్‌లో వ్యవసాయం ఎంతో అభివృద్ధి చెందిందని అందుకు వ్యవసాయ విద్య ఎంతగానో తోడ్పడుతోందని వ్యవసాయ విద్యా గ్లోబల్ వ్యవసాయ పరిశోధన మండలి మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్‌సీ. అగర్వాల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ' వ్యవసాయ విద్య, అవకాశాలపై వర్క్‌షాప్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు మొగ్గుచూపాలని, కమ్యూనికేషన్, యూత్ స్కిల్స్, పారిశ్రామిక రంగాలపై విద్యార్థులు పట్టు సాధించాలని సూచించారు. భారత్ ఆర్థికంగా ఎదగడంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమల పాత్ర కీలకమైందన్నారు. ఏఐతో భవిష్యత్‌లో గ్రామీణ విప్లవం వస్తుందని, రైతుల ఆదాయ మార్గాలు పెరుగుతాయన్నారు. 2040 నాటికి 17.7 లక్షల వ్యవసాయ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, 8 శాతానికి పైగా ఉద్యోగ అవకాశాలు ప్రతీ సంవత్సరం పెరుగుతాయన్నారు. ఢిల్లీలోని పలు పాఠశాలల్లో 6,7,8 తరగతుల్లో వ్యవసాయంపై వారం రోజులు నిర్వహించిన కోర్సు పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతమైందని దీంతో రైతుల పట్ల గౌరవం పెరిగిందన్నారు. భారతీయ పరిశోధన మండలి, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ దండా రాజిరెడ్డి తెలిపారు. డాక్టర్ అగర్వాల్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ గా ఉన్న కాలంలో విశ్వవిద్యాలయాలకు అనేక నిధులు అందాయని పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ జ్ఞాన ప్రకాష్ అన్నారు. కార్యక్రమంలో ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్కే మాథూర్, నారం డైరెక్టర్ డాక్టర్ లాల్, ఎన్.బి.పిజి.ఆర్ డైరెక్టర్ డాక్టర్ శరవనన్ , వర్సిటీ రిజిస్